# —డాక్టర్ భానుమతీ రామకృష్ణ

ఇది కేవలం ఆస్ట్రాలజీ, పామిస్ట్రీ తెలిసిన వాళ్ళే చదివితేనే అర్థమవుతుందేమోనని కొందరనుకొన్నా, అందరూ చదివి ఆనందిస్తారనే ఆశిస్తున్నా!

నా చిన్నతనం నుండీ, దాదాపు నలభై మూడేండ్లు పైగా, 'ఆస్ట్రాలజీ', 'పామిస్ట్రీ' స్టడీ చేయడమే నా కొక హాబీగా తయారయింది! దానికి తోడు మా కుటుంబ శ్రేయోభిలాషులూ, పెద్దలూ కొందరు ఆస్ట్రాలజర్సూ, పామిస్ట్రీ తెలిసిన వారూ కావడం వల్ల వారు ఇతర్ల జాతకాలు చూడ్డానికి మద్రాసు వచ్చినప్పుడంతా మా కోరిక మీద మా ఇంట్లోనే బస చేసేవారు.

వారు కొన్ని జాతకాలను గురించి డిస్కస్ చేసేప్పుడు మా జాతకాలూ చూసి చర్చించడం జరిగేది. దాంతో నాకు జాతకాలు చూసే పిచ్చి పట్టుకోవడంతో 'పామిస్ట్రీ' గూడా తెలుసుకోవాలనే ఉత్సాహం కలిగింది! నాకీ సైన్సులో వుండే ఇంట్రస్టును ఆ పెద్దలు నాకు జాతకాల గురించి పెద్ద పెద్ద బుక్సూ, పామిస్ట్రీ గురించిన బుక్సు నాకిచ్చారు చదివి తెలుసుకోడానికి!

'ఇదేం పిచ్చి! వుండే పనులు చాలక' అంటూ మా వారు మందలించినా, నాకుండే ఇంట్రస్టూ, గ్రహింపు శక్తీ చూసి ఆ పెద్దలునవ్వి "అలా అనకండి రామకృష్ణారావు గారూ. ఆమె జాతకంలో రవి స్వక్షేత్రంలో బుధుడితో కలసి వున్నాడు. ఆమెకు అన్ని విద్యలతో బాటు ఈ 'సైన్సు' తెలియాలని, ఆమె జాతకంలోనే వుంది" అని నవ్వేవారు! నాకు ఆస్ట్రాలజీ కంటే 'పామిస్ట్రీ' మీద ఎక్కువ యింట్రస్టుండేది!


కారణం మనుషుల జాతక చక్రాల్లో దాదాపు చాలా మంది ఒకే రోజున ఒకే సమయంలో పుట్టినవాళ్ల చక్రాలు ఒకటిగానే వుంటాయి! రాజూ, పేదా ఒకే సమయంలో పుడతారు! కాని వాళ్ళ జీవితాల్లో ఆ తేడా చక్రాల్లో కంటే చేతుల్లో కనిపిస్తుంది ఎక్కువగా. ఒకే సమయంలో పుట్టినా, భాగ్యవంతుడూ బీదవాడూ 'ఆస్ట్రాలజీ' ప్రకారం ఒకే విధమైన యోగం అనుభవించాలి గదా! చక్రాలు ఒకే విధంగా వుంటాయి. మరి వాళ్ళిద్దరి చేతుల రేఖలు చూస్తే అలా వుండవుగా- అక్కడే 'పామిస్ట్రీ' 'స్కోర్' చేస్తుందంటాడు పామిస్టు- అది కాదండీ. జాతక చక్రాలు ఒకటిగా వున్నా పూర్వ జన్మ సుకృతం అనేది గూడా ఒకటి మధ్యలో వస్తుందంటాడు ఆస్ట్రాలజరు? అదంతా లాభం లేదు గానీ, ఒక వైపు చక్రాలూ, మరొక వైపు చేతులూ కూడా 'స్టడీ' చేసి చెప్తేనే చాలా వరకు 'కరెక్ట్ ప్రిడిక్షన్స్' ఇవ్వగలం! అంటారు ఆస్ట్రో పామిస్టులు! ఇలాంటి 'డిస్కషన్స్'లో నేనూ పాల్గొనడం వల్ల నాకు వినికిడి జ్ఞానం జాస్తి గనక నా మైండ్‌లో వారి 'డిస్కషన్స్' అన్నీ రికార్డ్ అయ్యేవి! కొన్ని సార్లు వారంతా నాడీ గ్రంథాల చర్చల్లో దిగేవారు! అంతేగాదు! బోలెడు నాడీ గ్రంథాలు మేమంతా చదివించడం జరిగింది! అదొక తమాషా సైన్సు! కొన్ని జరిగినవి 'కరెక్ట్' అనిపించినా భవిష్యత్తు చాలా వరకు జరిగేది కాదు! గొప్ప గొప్పవారు వ్రాసిన నాడీ గ్రంథాలని తాటాకుల మీద సంస్కృతంలోనూ, తమిళంలోనూ చదివేవారు! నేను ఎన్ని పుస్తకాలు నాడీ గ్రంథాల నుండి వ్రాశానో నాకే గుర్తు లేదు! కాని చాలా వరకు జరిగేవి కావు! కాని నాడీ గ్రంథాల్లో (తమిళంలో) "కౌమార నాడీ" అనే పేరుతో రాయపేటలో మా నాన్నగారునా సప్తమ భావం నా పెళ్ళికి ముందు చదివించారు. అదొక్కటే చాలా అద్భుతమైన నాడీ గ్రంథం అని చెప్పాలి! అదొక్కటే తు.చ. తప్పకుండా జరిగింది. కారణం—చదివిన మహానుభావుడు చాలా వృద్ధుడు. తమిళ పండితుడు చిత్తశుద్ధితో కళ్ళు నీళ్ళు కారుతున్నా ఒక భూతద్దం పెట్టుకుని కండ్లు పొడుచుకుని తాటాకుల్లో వుండే వాళ్ళ పూర్వ కఠినమైన తమిళ భాష చదవడం, అది వున్నదున్నట్టు వచ్చిన వాళ్లకు చెప్పడం జరిగేది! ఆ వృద్ధుడితో ఆ కౌమారనాడీ మరుగుపడిపోయింది. నాకు జాతకాల మీద నమ్మకం



కలగడానికి నా పెళ్ళయింతర్వాత ఆ కౌమారనాడీనే నాంది! ఆ తర్వాత నాడీలన్నీ నమ్మదగ్గవిగా కనిపించ లేదు! ఏవో కొన్ని సంఘటనలు అక్కడక్కడా ఎదురు బదురుగా చాలాకాలం తర్వాత కొన్ని జరిగినా వ్రాసింది వ్రాసినట్లు ఏవీ జరగలేదు. చాలామందికి నాడీ గ్రంథాల పిచ్చి వుండేది ఆ రోజుల్లో! ఏది ఏమైనా ఆస్ట్రాలజీ, పామిస్ట్రీ డీప్‌గా 'స్టడీ' చేస్తే చాలా గొప్ప 'సైన్సు' అంటాను! ఈ సైన్సుని వ్యాపారంగా పెట్టుకుని చెప్తే అది చిలక జోస్యం కింద తయారవుతుందేమో గాని, చిత్తశుద్ధితో జాతకంతో పాటు చేతుల్లో రేఖలూ చూస్తే చాలా వరకు ప్రిడిక్షన్స్ పర్ఫెక్ట్ అయినవి నాకు తెలుసు! ఆ! ఏం గ్రహాలో! ఏం జాతకాలో' అని పైకి బుకాయించినా ప్రతి జీవికీ తన భవిష్యత్తు తెలుసుకోవాలనేటు వంటి ఉబలాటం వుండక తప్పదు!

మనుషుల మీద గ్రహాల ప్రభావం ఎంత పని చేస్తుందో ఈ మధ్య జరిగిన ఎలక్షన్లలో కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది! నా ఉద్దేశ్యంలో అన్ని గవర్నమెంట్లనీ మించింది 'ప్లానిటరీ గవర్నమెంట్' అని! ముఖ్యంగా గ్రహాలే మనుషుల్ని తోలు బొమ్మల్లా ఆడించేస్తుంటా యేమో? ఒక్క మనుషులేమిటి! దేవుళ్లని కూడా

# గ్రహపాట్లూ- అగచాట్లూ




ఒక్కోసారి ఆట పట్టించి ఏడిపించే గ్రహాలకీ కొన్ని గ్రహపాట్లూ, అగచాట్లూ వున్నాయి పాపం! పీత కష్టాలు పీతవి!

పన్నెండు రాశుల్లో తిరిగే తొమ్మిది గ్రహాలకీ కొందరికి రెండేసి ఇండ్లు వున్నాయి. గురువుకి ధనస్సు రాశి, మీన రాశి, శుక్రుడికి వృషభ రాశి, తులా రాశి, బుధుడికి మిథున రాశి, కన్యా రాశి, కుజుడికి మేషరాశి, వృశ్చికరాశి, శనికి మకరరాశి, కుంభ రాశి, ఇలా ఎటొచ్చీ రవికి సింహరాశి ఒక్క ఇల్లే! చంద్రుడికి కటక రాశి ఒక్కటే యిల్లు! ఛాయాగ్రహాలు రాహు కేతువులు వక్రగతిలో అన్ని ఇళ్ళూ తిరుగుతూ ఏ యింట్లో వుంటే ఆ యింటి యజమాని ఏం ఫలితాలు ఇస్తాడో అవే వాళ్ళూ ఇస్తూ వాళ్ళ సహజమైన స్వభావాలూ కొన్ని చూపిస్తుంటారు – అద్దెకున్న వాళ్ళు యిల్లు పాడు చేసినట్టు.

ఈ తొమ్మిది గ్రహాల్లో ముఖ్యంగా ఏడు గ్రహాల్లో మనుషుల్లో ఒకళ్ళంటే ఒకళ్లకి పడినట్లే వాళ్లల్లో వాళ్ళకే (గ్రహాలకీ) మిత్ర శత్రుత్వాలు వున్నాయి మరి! గురు, శుక్రులకి పడి చావదు! కారణం ఒకడు దేవ గురువు, రెండవ వాడు రాక్షస గురువు. గురువుకి మిత్రులు రవి, చంద్ర కుజులు! అలాగే కుజుడికీ శనికీ పడదు! ఉప్పు నిప్పు! వీళ్లిద్దరూ ఒక చోట కలిసినా, పరస్పరం ఎదురు బొదురుగా వున్నా ఘోర యుద్ధాలూ, భూ కంపాలు, యాక్సిడెంట్లూ ఉత్పా తాలూ జన నష్టం అంటుంది శాస్త్రం! కాని ఇప్పుడు ప్రపంచ పరిస్థితి గ్రహస్థితిని గూడా అధిగమించి పోయింది. శని, కుజులకు సంధి కుదుర్తుందేమో గాని మనుషుల్లో సంధి కుదిరేట్టు లేదు.

"అసలేమిటీ ప్రపంచ వినాశానికి కారణం గురూ గారూ!" అంటూ ప్రస్తుతం మిథున రాశి (బుధు డింట్లో) కృష్ణా రామా అనుకొంటూ కూర్చున్న గురువుగార్ని వచ్చి పలకరించాడు మొన్నా మధ్య మిథున రాశి మీదుగా వచ్చిన చంద్రుడు! గురువు జపమాల పక్కన పెట్టి ఒక్క నిట్టూర్పు విడిచి "ఏం చేస్తాం నాయనా! వినాశ కాలే విపరీత బుద్ధి' అన్నారు ఇందుకే శని కంటే గూడా అతి మందంగా నడిచే కొన్ని పెద్ద గ్రహాలు ప్రపంచానికి మంచి స్థానాల్లో లేకపోవడం ఒక కారణం అనుకో! అదుగో చూడూ! ఎదురుగ్గా నా ఇంట్లో శని ధనూరాశిలో కూర్చుని, నన్నెక్కిరిస్తూ ఎగతాళి చేస్తున్నాడయ్యా! చూడు ఒంటి నిండా చూనె పోసుకొని నువ్వులు తింటున్నాడు! రెండు సంవత్స రాలుగా నా ఇల్లు ధనస్సులో ఆ కుంటి శనిగాడు కూర్చుని నానా ఛండాలం చేసి వుంటాడు. మన వాడు రవికి నేనంటే భక్తి శ్రద్ధలున్నాయి గనుక ఒక నెల రోజులు నా యింట్లో ఆ శనిగాడితో పేచీ పడి వాడి దృష్టిని తన కిరణాలతో నా మీద పడకుండా చూస్తు న్నాడు. చంద్రా నువ్వు ప్రతి నెలా నా ఇంటి మీదుగా వెళ్తుంటావు గదా! కాస్త నా ఇంటి గతి చూడు నాయనా! నువ్వుల చూనెతో మడ్డి పట్టి వుంటుంది! నా పూజ గది శుభ్రం చేసి కాస్త నా మడి బట్టలు ఉతికి ఆరేసి పదెయ్యి చంద్రా- నా వంట పాత్రలేమయినాయో!"

చంద్రుడు: "ఇంకా ఏం వంట పాత్రలు గురువు గారూ!... మొన్న శుక్రుడు వెళ్లాడుగా మీ ధనస్సుకు! యిక చెప్పాలా! శని శుక్రులు మిత్రులు గదా! మీ మడి బట్టలన్నీ కింద పరిచి వాటి మీదనే ఇద్దరు జూదం ఆడుతూ, మీ మడి పాత్రల్లో మద్యం నింపి, శుభ్రంగా తాగేస్తూ, మధ్య మధ్య ఆటలూ, పాటలూ ఓయబ్బో మీ ఇల్లు ఒక జూద గృహం చేశారనుకోండి!" అది విన్న గురువు భోరున ఏడుస్తూ "చంద్రా మనం ఎంత దురదృష్టవంతులమయ్యా! యిప్పుడు అర్థమవుతోంది! మనకంటే మనుషులే నయం! వాళ్ల కిష్టం లేకపోతే ఇళ్లు అద్దెకివ్వరు! కాని మన గ్రహాలకి మన కొంపల మీద మనకే అధికారం, స్వతంత్రం లేదే!... ఇష్టం వున్నా లేకున్నా మనం లెక్క ప్రకారం మన కొంపల్తో బాటు అన్ని గ్రహాల కొంపలూ తిరగాలే!- మన బ్రతుకులు ఎంత అస్వతంత్రపు బ్రతుకులయ్యాయో ఆలోచిం చావా!.. అంటూ కండ్లు తుడుచుకున్నాడు గురుడు!

చంద్రుడు: అవును గురువుగారూ! మనుషులకి వాళ్ల వాళ్ళ ఉద్యోగాలకు గవర్నమెంట్ శెలవులంటూ ఇస్తారు! అనారోగ్యంగా వుంటే మనుషులు 'సిక్ లీవు' పెట్టి ఇంట్లో కూర్చుంటారు! ఒక్కోసారి పనికి పోవ డానికి బద్ధకిస్తే ఏదో సాకులు చెప్పి శెలవు బెట్టి పెళ్లాం

పిల్లల్తో సినిమాలకీ, బీచీలకీ, షికార్లకూ వెళ్తారు!... పండగలొస్తే పంచ భక్ష్య పరమాన్నాలు చేసుకు తింటారు! లేకపోతే ఏ హోటలుకో వెళ్లి తింటారు! మన గ్రహాలకి పన్నెండు రాసుల్లోనూ పన్నెండు కొంప లిచ్చారు! ఏ రాశిలో గూడా ఒక్క హోటలూ, కేంటీనూ లేదు! విరామం లేకుండా తిరిగే నా బ్రతుకు మరీ అన్యాయం గురువు గారూ! ఒక్కొక్క రాశిలో రెండున్నర రోజులూ లేక రెండుంకాలు రోజు కంటే ఎక్కువ వుండేందుకు నాకు వీలు లేదే! అడుక్కు తినే వాడిలా ఇల్లు విడిచి ఇల్లు లెక్క ప్రకారం తిరుగుతూ వుండాలాయె!.. మనం ఆగితే ప్రపంచం ఆగిపోతుం దంటూ దేవుళ్లంతా మనల్ని కాలచక్రానికి కట్టి పడేశారు గురువు గారూ! మనల్ని మోసం చేశారు!... మనం ప్రపంచంలో మనుషుల మంచి చెడులు మాట్టం తప్ప మన మంచి చెడులు ఎవరూ పట్టించుకోడం లేదు! నిజం చెప్పాలంటే మన బ్రతుకులు బానిస బ్రతుకుల నాల్పిందే గురువుగారూ! విరామం లేకుండా తిరిగి తిరిగి నా బుర్ర చెడిపోయింది గురువుగారూ! అందులోనూ పదిహేను రోజులు వెన్నెల్లో వున్నా, పదిహేను రోజులు చీకట్లో తిరిగి కండ్లు మరీ చెడిపోయాయి! మొన్నామధ్య మీ ఇంట్లో రెండుసార్లు జారిపడ్డాను!... మరి మీ ధనుస్సంతా శనీశ్వరుడు నూనె మయం చేశాడు గదా!" అంటూ వాపోయాడు చంద్రుడు. అది విన్న గురుడు గుండె బాదుకుంటూ "హయ్యో పరమేశ్వరా? ఆ దరిద్రుడు కుంటి శని నా యిల్లంతా అంత అధ్వాన్నం చేశాడన్నమాట! కాస్త యిసారి నువ్వే శుభ్రం చేయాలి చంద్రా!"

చంద్ర: ఎలా గురువు గారూ! ఆ శనీశ్వరుడంటే ఎవరికి సరిపడుతుంది! అతనికి నేనన్నా, రవి కుజులన్నా సరిపడదుగా! నేనెప్పుడు మీ ఇంటి మీదుగా వెళ్లినా యీ రెండేళ్లల్లో అతని చేత నానా తిట్లూ తినే వెళ్తొస్తున్నా! నేను ఆడంగి చెధవనట! గురువును (మిమ్మల్ని) కాకా పట్టే, కాళ్ళు పట్టే బ్రతికే పేడి కుంకనట! ఇంకా ఎన్నో! రవి కుజులైతే మాటకి మాట శనిని పట్టుకుని దులిపేస్తారు! కుంటి వాడా నోర్మూసుకో అంటాడు రవి! మా జోలికొస్తే కత్తి పీటలో పీక పర పర కోసేస్తానంటాడు కుజుడు! అందుకే వాళ్లంటే కాస్త లోపల భయం శనికి-బుధుడొస్తే సరి మహా సంతోషం. శుక్రుడొస్తే పట్ట పగ్గాలే వుండవని చెప్పాగా శనికి! ఆటలూ పాటలూ! తాగుళ్లూ, తందనాలూ! అవును గురువుగారూ ఇప్పుడు మీరు మీ ఇంటిని (ధనుస్సును) నేరుగా మాస్తున్నారు గదా! మీ శుభ దృష్టి ఆ శనీశ్వరుడి చెడు తగ్గించాలిగా!

గురువు: ఏం శుభ దృష్టి నాయనా! నా ఇంట్లో నాకు సరిపడని వాళ్లుంటే ఆ ఇంటి వేపు సంతోషంగా ఎలా మాసేది! - ఏదో గుడ్డిలోమెల్లగా మంచి చేయగలను అంతే! పైగా ఆ శని దృష్టి నా మీద పడి నాకు మతి చెడుతుంటే మంచి ఎంతని చేసేదయ్యా! చెయ్యకా తప్పదు!

చం: బాధ పడకండి గురువుగారూ! మరో రెండు నెలల్లో శనీశ్వరుడు తన ఇల్లు మకరానికి వెళ్ళిపోతాడుగా! అప్పుడునేను మీ ఇల్లు ధనస్సుకు వెళ్ళిన రెండు రోజుల్లో

# సంక్రాంతి చలి

కాళ్లలోన పుట్టి కడుపులోపల జొచ్చి
చెవుల యందు దూరి చెంపనొక్కు
ఇండ్లలోనె సీతువింతలు సేసిన
బైట దాని త్రుళ్లు పట్ట తరమె!

మొగము కనిపించకుండగ ముసుగుదన్ని
ఊపిరాడక దుప్పటి నోసరింప
నందు సుడిమాయగానేమ చలి పిశాచి
ఎట్లు గడవంగ వచ్చురా హిమదినాలు!

చదువు జరగదు వటులకు సహజరీతి
కలము సాగదు కవులకు గాయకులకు
గొంతు పెగలదు సాధన కుదరబోదు
నర్తకాళికి చలియెంత ధూర్తబుద్ధి!

క్రొత్త జంటకు భోగానుకూలమౌను
పేదలకు పెద్దలకు భయాపాది యౌను
దోమలకు పంట కాలమై ఆము మీర
శీత సమయంబు గ్రసియించె భూత ధాత్రి

భోగిమంటలు బంధుల ఆగమములు
క్రొత్త పంటలు విందులు కోడిపోరు
కలిగెనటుగాక మకర సంక్రాంతివేళ
కడిది చలిదాడి నెదిరింపగలరె జనులు!

— శనగన నరసింహస్వామి

మీ ఇల్లు అద్దంలా శుభ్రం చేసేస్తాను! పుణ్యావాచనం గూడా చేయిస్తాను!

గురు: ఏం లాభం నాయనా! మళ్లీ వక్రంలో మరో నాలుగు నెలలు నా ధనుస్సు కొస్తాడుగా ఆ శనిగాడు!

చం: పోనీ ఆ తర్వాత మళ్ళీ చేయిస్తా శుభ్రం.

గురు: ఏం ప్రయోజనం నాయనా! మళ్ళీ మరో సంవత్సరం లోగానే ఆ రౌడీ రాహువు వస్తాడు గదయ్యా నా ఇంటికి!

అంటూ దిగాలు పడ్డ గురువుగార్ని చూసి ఫక్కున నవ్వాడు చంద్రుడు!

గురు: ఏం చంద్రా! నా బ్రతుకు నీకూ ఎగతాళిగా వుందా!

చంద్రు: అపచారం గురువు గారూ! అంతమాట అనకండి! నేను నవ్వింది ఎందుకంటే మీ అంతటి దేవ గురువు బృహస్పతి గారే జరగబోయే ఆ దుష్ట గ్రహం రాకను గురించీ, వాళ్ల చేతల్ని గురించి ఇంత భయాందో ళనలు పడుతుంటే, పాపం మానవులు భయ భ్రాంతులు కావడం సహజమే గదా అని! అన్నట్టు పాపం ప్రస్తుతం ధనూరాశి వాళ్లను శని చాలా బాధలు పెట్టి వుండాలే!

గురు: ఆ! వాడికిష్టమైన శుక్రుడి రాశి వృషభ తులా లగ్నాల వాళ్ళకి తన మకర, కుంభాల వారికీ ధనూరాశి అయినా అంతగా హాని చేయడులే! కాని సహజమైన తన బుద్ధి చూపకుండానూ వుండడు!

చంద్ర: వృషభరాశి, తులారాశి వారికి?

గురు: చెప్పాగా! తులా రాశికి మూడో ఇల్లు గనక బ్రహ్మాండంగా యోగిస్తాడు. వృషభానికి నా ధనుస్సు రాశి అష్టమంగాను, ఎక్కువ చెడు చేయకపోయినా, తనున్నానంటూ కాస్త ఇబ్బందులు పెట్టి ఒక్కింట్లో పన్నీరు మరొకింట్లో కన్నీరు వాడి బుద్ధి పోదుగా! అలాగే ఒక రోజు పండుగా ఒక రోజు ఎండుగా ఏదో అఘోరిస్తాడు!

చంద్రు: అయితే ప్రస్తుతం మీరు మిధున రాశి వాళ్లకి మంచి ఫలితాలివ్వాలే! మరి జన్మ గురు అంటారే-ఎలా ఇస్తారు గురువుగారూ!

గురు: ఆ శని గాడు మకరానికి వెళ్తే నా బుర్ర పని చేస్తుందయ్యా! అందాకా నన్నేం అడక్కు! ఈ బుధుడు తక్కువవాడా! ఎందుకులే! గోడ మీద పిల్లి గదా! నాకు అట్టే సరిపడదు!

చంద్ర: అయితే మీకు శుక్రుడు బద్ధ శత్రువు గదా! మరి వృషభ రాశి వాళ్ళకీ, వృషభ లగ్నం వాళ్లకీ చెడు చేస్తారా!

గురువు: నేనెవ్వరికీ చెడు ఎక్కువ చేయలేనయ్యా! చేతనైతే మంచే ఎక్కువ చేస్తాను! వృషభం కంటే తులారాశి, తులా లగ్నం వాళ్లకి అంతకంటే మేలు చేయగలనేమో! అయినా వక్రాల్ని బట్టి సుమా! ఒక్క విషయం చెప్తాను విను చంద్రా! మనుషులు గూడా వాళ్ల యిండల్లో వాళ్లున్నప్పుడూ, లేక వాళ్ళ కిష్టమైన మిత్రుల ఇండ్ల కెళ్లినప్పుడూ సంతోషంగా ఏదైనా తీసుకెళ్లి ఇవ్వడం- నలుగుర్తో సరదాగా మాట్లాడ్డం, ఆ సమయంలో ఎవరే సహాయం అడిగినా చేసేటువంటి మానసికానందం వుంటుంది! అదే మనసు సరిపడని వాళ్ళ కొంపలి కెళ్లవల్సి వచ్చినప్పుడు, అలాంటి వాళ్ళు ఎదురుపడ్డప్పుడు ఏ మురికి కాల్వ పక్కనో కారు ఆపుకుని దుర్వాసనకి ముక్కు మూసుకుని కూర్చొన్న ప్పుడు ఎవరైనా ఏదైనా అడిగినా పలకరించినా ఎలా వుంటుంది! అదే పరిస్థితి మన గ్రహస్థితి గూడా!

చంద్రు: బాగా చెప్పారు గురువు గారూ! నేను వచ్చిన ప్పుడంతా మీతో కొన్ని తెలియని విషయాలు మాట్లాడి తెలుసుకోవాలని వుంటుంది! అందరితోనూ నేనీ విష యాలు చర్చించలేను గదా! నా ఆప్తులు రవీ, మీరూ, కుజుడూ. వాళ్లంతా మిలటరీ వాళ్ల మీరు తప్ప! ఇక రోజుల్లెక్కలో పన్నెండురాసులూ తిరిగే నాకు నెలకొక సారే మీతో కలిసే భాగ్యం కలుగుతుంది!

గురు: సంతోషం నాయనా! అందుకే మనం ఇద్దరం కలిసినప్పుడు పుట్టినవాళ్లది "గజ కేసరి యోగం" అనబడుతోంది! అదే నేను రాహువుతో కలిసి వున్న ప్పుడు పుట్టిన వాళ్లది, "గురు ఛండాల యోగం" అనబడుతోంది... అన్నట్టు రాహువు అంటే గుర్తొ చ్చింది! రేపు ఆ శని గాడు నాయిల్లు ధనుస్సు ఖాళీ చేసి వెళ్లేప్పుడు నా మడి పాత్రలూ గ్రంటా మద్యం తాగి

